కథ

# జీవన కెరటాలు

– కోలపల్లి ఈశ్వర్

**చా**లా రోజుల తర్వాత మళ్ళీ ఈ ఊళ్ళో అడుగుపెట్టాను. ఇదంతా నాకు సుపరిచితమైన మార్గమే. ఈ దారిలో నేను మరచిపోలేని మధుర స్మృతులను అందించిన కాన్వెంటు వున్నది.

అది నేను పాఠాలు నేర్చుకున్న స్కూలు కాదు. ఎన్నడూ చవిచూడని ప్రేమ స్వప్నాల గిలిగింతలను స్పర్శించిన ఆలయం. ఇక్కడకు చేరుకొంటున్నానన్న ఊహలోనే నా వయస్సు పదేళ్ళు వెనక్కి వెళ్ళిపోయింద.

**జీ**వితపు ముళ్ళకంచెల్లోంచి రక్తసిక్తమై, అనుభవాల కొలిమిలో హృదయం కాలిపోయి, కలలు ఫలించని మసకబారిన కళ్లల్లో.. కేవలం ఒకే ఒక్క రూపాన్ని భద్రపరచుకుని... ఇక్కడికి వచ్చాను.

పదేళ్ళ క్రితం నా వయస్సు ఇరవై వసంతాలు. ఈ రోజు అద్దం సైతం నన్ను చూసి అసహ్యించుకొంటుంది. ఇప్పుడు వందేళ్ళ శిశిరాలకి సంకేతం నేను.

ఈ కాన్వెంటులో ఉపాధ్యాయునిగా నాతోపాటు ఆడవాళ్ళే ఎక్కువ మంది చేరారు ఆ సంవత్సరం. పూలమధ్య సీతాకోక చిలుకలా వచ్చింది ఒక యువరాణి. ఆమెని యువరాణిగా అనుకున్నాను. విరిబోణి అందామనుకొన్నాను. నీలవేణిలాంటి ఆ అందం పేరు మెర్సీ అని తెలిసింది.

ప్రేమించే వయస్సులో వున్నా... నన్నెవరూ ప్రేమించే సాహసం చేయరని నాకు బాగా తెలుసు. కారణం ఆకర్షించతగినంత దృఢకాయమూ లేదు. కనీసం మామూలు పర్సనాలిటీ కూడా లేదు. కానీ జాయ్‌మెర్సీకి ఇవేవీ పట్టనట్టుంది. కొద్దిరోజుల్లోనే నాకో మంచి స్నేహితురాలుగా మారిపోయింది.

నాలో ఏం చూసి జాయ్ నన్ను ఆదరించింది?

'నువ్వు ఇంత సాధు వుంగవునిలా వుంటే ఎలా స్వామి– తాకితే మైలపడతావా ఏమి? అంత దూరంగా నిలబడతావెందుకు అంటూండేది.

హెడ్మాస్టర్ చూసాడంటే మన ఇద్దరి సంగతేమో కానీ నా ఉద్యోగం మాత్రం ఊడిపోవడం ఖాయం.

అందుకే ఆ బోండాం గాడి దృష్టిలో పడకూడదండీ. మీతో ఏం మాట్లాడినా వాడికి బీపీ పెరిగిపోయి...

మగవాడివి ఆడదాన్ని భయపడతావేం? మరీ మడిగట్టుక్కూర్చుంటే బాగుపడ్డట్టే.

ఇలాంటి మాటలు విన్నప్పుడు నాకు మరో ఆలోచన ఏదీ రాకపోవడం విడ్డూరం అని ఇప్పుడనిపిస్తోంది. ఆనాడు ఇదంతా నా చెక్కుచెదరని సత్ప్రవర్తనకి జనం ఇస్తున్న సర్టిఫికెట్‌లా ఫీలయ్యాను.

మిగతా స్టాఫ్ అంతా ఆడవాళ్ళే. ఎక్కువ మంది పెళ్ళికాని అందగత్తెలే. అయినా జాయ్ అంటే అదో ప్రత్యేకమైన గౌరవం నాకు. అది గౌరవమా? ఇష్టమా? ఆకర్షణా?' ప్రేమా? కోరికా? కోరిక అంటే ఆ... కోరిక మాత్రం కాదని ఇప్పుడు చెప్పగలను.

జాయ్ మెర్సీ ఉదయాన్నే ఫ్రెష్‌గా, అప్పుడే రెక్కలు విప్పుకున్న పువ్వులా... స్కూలు ఎంట్రన్స్‌లో కనిపించకపోతే ఆ రోజంతా మనసు మనసులా వుండదు. జాయ్ వుంటే పని పనిలా కాక ఎంజాయ్ చేస్తున్నట్టుగా ఉంటుంది.

జాయ్ ఉన్నట్టుండి ఒకరోజు నా చేతిని, తన మృదుకోమలమైన చేతిలోనికి తీసుకొని కంగ్రాట్స్ అంది. ఆ క్షణం నా నరనరాల్లో పరవశం ఏదో పొంగులై పొర్లింది. మీరు మన స్కూలు పిల్లలతో వేయించిన హాస్యనాటిక సూపర్బ్. అదిరిపోయింది అంది.

జాయ్ ప్రక్కన నిలబడితేనే అదో వింతైన సౌరభం గుభాళిస్తుందే ఇక ఆమెని ఒక్కసారి కౌగిలించుకుంటే...

అంతే... ఆ రోజుల్లో ఎప్పుడో ఒకసారి కలిగే చిలిపికోరిక అది. అంతకన్నా మరో ఆలోచన లేదు. కానీ జాయ్. పెళ్లయి, మూడేళ్ళ కూతురు ఉన్న స్త్రీ. ఆమె పట్ల నాకున్న ఈ ఇష్టాన్ని ప్రేమ, అనురాగం, అభిమానం వంటి ఏ పేరుతో పోల్చగలను?

జాయ్ భర్త డాక్టరు. అతని ఛాయ తారు నలుపు జాయ్‌ది చామనఛాయ. జాయ్ కూతురు జాయ్ రంగుకన్నా చిక్కనే, కానీ జాయ్‌కి కలర్ అంటే తగని మక్కువ. ఎర్రగా దబ్బపండు ఛాయలో మెరిసిపోయే పాపలంటే జాయ్‌కి చెప్పలేనంత ఇష్టం.

'పెళ్ళి చేసుకోవా? అంది జాయ్ ఓ రోజు లంచ్ అవర్లో తన టిఫిన్ నాకు షేర్ చేస్తూ.

అబ్బే వద్దండి అన్నాను టిఫిన్ వంక చూస్తూ.

ఏమిటి పెళ్ళే వద్దా అంటూ పడీ పడీ నవ్వుతుంటే కన్నార్పకుండా చూశాను జాయ్ వైపు. ఇంత అపురూపమైన, అణుకువగల ఆడది దొరికితే ఎందుకు చేసుకోను అని అనబోయానే గానీ అంటే నా కేరెక్టర్ ధ్వంసమైపోతుందని భయపడ్డాను.

నా పర్సనాలిటీకి, నాకునచ్చిన అమ్మాయి దొరుకుతుందా? అన్నాను.

సన్నగా ఉన్నావనా?

అవును.

ఉంటే ఏం అంత చక్కని కలరుంది నీకు అది చాలదా లేత స్వామీజీ.

కలరుంటే సరా. మీ ఆయనలా కళ వుండాలి గానీ ఈ మాటకి జాయ్ బదులు చెప్పలేదు. మౌనంగా, ఏ భావమూ చూపకుండా, టిఫిన్ బాక్స్‌తో వాష్‌బేసిన్ వైపు నడిచింది.

స్కూల్ అవర్స్ తర్వాత ఎన్నోసార్లు ఇద్దరమే క్లాస్ రూంలో వున్న సందర్భాలున్నాయి. కానీ నేనెప్పుడూ ఈ విషయం ప్రస్తావించలేదు.

జాయ్‌మెర్సీ నాకెప్పుడూ సమీపంలోనే వుండేది. ఆమె సాన్నిహిత్యంలో ఏదో ఆనందం వుందని తెలుసు కానీ, అదేమిటో ఏమిటో... చాలా





## ఖాన్‌లని పట్టేసిన రాణి

సరిగ్గా ఆడని 'రాజా కి ఆయేగీ బారాత్' సినిమాలో షాదాబ్ ఖాన్‌తో పరిచయమైన రాణీ ముఖర్జీ 'గులామ్'లో అమీర్ ఖాన్‌తోను, 'కుచ్ కుచ్ హోతాహై' లో షారూఖ్ ఖాన్‌తోను, 'హలో బ్రదర్'లో సల్మాన్ ఖాన్‌తోను చేసేస రికి వరుసలో తర్వాత ఛాన్సు తమదేనని ఫర్దీన్ ఖాన్, అర్బాజ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్‌లు రెడీ అయిపోతున్నారట!

రోజులు వరకు అవగతం కాలేదు.

ఒక సంవత్సర కాలంలో జాయ్‌మెర్సీ నాకెంత దగ్గరకావడానికి ప్రయత్నించిందో అప్పుడు నేను గుర్తించలేకపోయాను. నైతిక విలువలని ప్రేమించ డంలో అంతులేని సంతృప్తి పొందేవాణ్నేమో. అసలు జాయ్ అంతరంగాన్ని పసిగట్టలేకపోయాను.

ఆరోజు తన కూతురు లూసీ పుట్టిన రోజని, తప్పకుండా రమ్మని వాళ్ళ ఇంటికి ఆహ్వానించింది జాయ్. ఏదో అనుమానంతో చూస్తుంటే 'మరేం లేదు. ఇలాంటి ఫంక్షన్‌లు నాకంతగా ఇష్టంలేదు. ఇవాలైనా వచ్చి నాకింత ఆనందాన్ని కలిగిస్తావని ఆశించడంలో తప్పలేదనుకుంటా' అన్నది.

నేను రానని చెప్పలేకపోయాను.

ఓవైపు ఏదో తెలియని ఆనందానుభూతి, మరో వంక సందేహం. అయినా పిలిస్తే వెళ్ళకపోవడం సభ్యత కాదు అనుకుంటూ వెళ్లాను. అక్కడ ఫంక్షన్ జరుగుతున్న సూచనలేవీ కనిపించలేదు. ఆశ్చర్యపోతూనే లోనికి అడుగు పెట్టాను.

జాయ్ ప్రేమగా ఆహ్వానించింది.

'సారీ! ఫంక్షన్. కేన్సిల్... అదే ఫంక్షన్ జరుపుకోవడం లేదు. మావారి బాల్య స్నేహితునికి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తేనూ... తను మరో ఫ్రెండ్‌తో కలసి బైక్‌మీద వెళ్ళిపోయారు. అయినా చెప్పానుగా ఏదో చిన్న డిన్నర్ ఎరేం జ్‌మెంటే తప్ప ఇలాంటి ఫంక్షన్ నాకు ఇష్టం లేదని.

ఇంట్లో మరెవరూ ఉన్నట్టులేదు. ఇల్లు చిన్నదే కావడం వల్ల ముందు గదిలోంచే ఓ ప్రక్క బెడ్‌రూం, మరోవైపు కిచెన్‌రూం కనిపిస్తున్నాయి ఇల్లంతా నీట్‌గా సర్ది వుండడంతో ఇరుగ్గా ఉన్నట్ట నిపించడంలేదు.

పిల్లలు కనిపించరేం? లూసీ పుట్టిన రోజని కదా చెప్పింది? అసలు ఫంక్షన్ వాతావరణమే కనిపించ డంలేదు. అయినా ఫంక్షన్‌కి మరెవర్నీ పిలవకుండా తనని మాత్రమే పిలవడంలో అంతరార్థం?

'చెప్పానుగా. ఫంక్షన్ కేన్సిల్ అని...' నా ముఖంలో కనిపిస్తున్న అనుమానాలకు అడక్కుండానే రిప్లయ్ చెప్తూ అంది జాయ్. 'లూసీ వాళ్ళ అత్తయ్యతో అంటే మా ఆడపడుచుతో కలసి సినిమాకెళ్ళింది.

మరయితే ఇంక అక్కడ వుండవలసిన పనేమిటి నాకు? 'వెళ్తానండి మరి' అంటూ కుర్చీలోంచి లేస్తుండగా.. తన కోమలమైన చేతులతో నా భుజాలు పట్టుకుని ఆపింది ఆమె.

ఏం జరగబోతోంది? నాలో ఏమవుతోంది? రాక రాక వచ్చావు. అప్పుడే వెళ్తానంటావేం? విందు ఆరగించకుండానే? అంటూ చిలిపిగా చూస్తూ.

ఆ ఏకవచనానికి ముగ్ధుడినవుతూనే ఆమె నన్ను రెచ్చగొడుతోంది అని అనుమానపడసాగాను.

'ఫంక్షనే లేనప్పుడు ఇంక విందెందుకండీ' అన కుండా 'మరోసారి ఎప్పుడైనా వస్తాన్లెండి. విందు ఆ అకేషన్‌లో ఇద్దరుగానీ' అన్నాను మొహమాటంగా.

'అదేమీ పనిచేయదు గానీ. రా ముందు ఇల్లు చూద్దువుగానీ' అంటూ లేవదీసింది. ఉన్న మూడు గదుల్లో చూడాల్సిందేముంది గనుక అనుకున్నా, అసంకల్పితంగానే ఆమెను అనుసరించాను.

ఇంట్లోని సామాన్ల గురించి, ప్రత్యేక వస్తువుల గురించి, ఎవరు, ఎప్పుడు కొన్నారో సంగతులు కూడా చెబుతోంది. ఇంకా ఏవేవో విషయాలు మాట్లాడుతూ చివరగా బెడ్‌రూంలోకి తీసుకెళ్ళింది.

ఖరీదైన వేవీ లేవక్కడ. కానీ బెడ్ చూడ్డానికి అందంగా వుంది.

'నిలబడ్డావేం? కూర్చో' అంటూ బెడ్‌పై కుదేసి నంత పనిచేసింది నన్ను. తను కూడా నాకు దగ్గరగా బెడ్‌పై కూర్చుంది. నేను బిడియంగా కాళ్ళు క్రిందపెట్టి కొద్దిగా సైడ్‌కి తిరిగి వుంటే... ఆమె నా ఎదురుగా మోచేతిపై తలానిచ్చుకుని విలాసంగా వాలిపోయినట్టుగా.

నైటీలోని ఆమె శరీరంలోని ప్రతి ఒంపూ నన్ను పిచ్చివాణ్ని చేస్తోంది. ఆమె ఎదపొంగులు నైటీ లోంచి బయట పడడానికి ప్రయత్నిస్తున్నట్టుగా ఉన్నాయి.

బెడ్‌పై అటూ ఇటూ కదుల్తూ ఏవేవో విష యాలను చెప్పసాగింది. సినిమాలు, స్కూలు విషయాలు, తన అనుభవాలు, అనుభూతులు. ఇలా ఒక్క విషయమంటూ లేదు.

జాయ్ కాస్సేపు రెండు చేతులు గెడ్డం కానిం చుకుని ముందుకువంగి బోర్లాపడుకుని నా వైపు తిరిగి మాట్లాడుతోంది. మరి కాసేపట్లో కాలుపై కాలు వేసుకొని పైకప్పు వంక చూస్తూ వెల్లకిలా పడుకుని మాట్లాడుతోంది.

ఆమె అందాల్ని చూసి పరవశించిపోసాగాను. కానీ అలా ఆమె అంగాంగ సౌందర్యాలను క్రీగంట చూస్తున్నట్టుగా ఆమెకి తెలియకూడదని జాగ్రత్త పడుతున్నాను.

అలా అరగంట గడిచాక ఆమె ఉన్నట్టుండి వాల్‌క్లాక్‌కేసి చూసి... దిగ్గున లేచికూర్చుంది.

## సుస్మిత, విక్రమ్‌ల తగాదా

'దస్తక్' సినిమాతో మొదలైన సుస్మితా సేన్, విక్రమ్ భట్‌ల ప్రేమ వ్యవహారం ఇండస్ట్రీలో పెద్ద దుమారమే రేపింది. కానీ అదేం విచిత్రమో గాని సెట్లో అందరి ముందూ ఒకరినొకరు నానాబూతులూ తిట్టుకుని చూసే వాళ్ళకి 'ఇక ఆరోజుతో ఇద్దరి పని సరి' అనిపించేట్టు చేసి, ఆ రాత్రికి హోటల్లో ఒకే గదిలో కలసి కబుర్లు చెప్పుకుంటూ గడిపి తెల్లారేసరికి నవ్వుకుంటూ బయటికొస్తారు.



టైం ఎనిమిదీ నలభై ఐదు. అంటే తన కూతురు వాళ్ళు సినిమా నుంచి మరికాసేపట్లో తిరిగి వస్తారన్న మాట. కంగారుగా లేచి కిచెన్‌లోకి నడిచింది. నేను ముందు గదిలోకి వచ్చి చెప్పులు తొడుక్కుంటూ 'వస్తానండీ ప్రిపేర్ చేయవద్దు' అని అరిచాను. ఆమె 'ఒక్క నిముషం' అంటూ నాలుగు నిముషాల్లో కాఫీ కప్పుతో వచ్చింది.

'సారీ పార్టీ అని పిలిచి మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను' అంటూ నాకేసి చూడకుండా తిరిగి ఏదో పనున్నట్టు లోనికి నడిచింది. నేను ఏదో తప్పుచేసిన వాడిలా గబగబా కాఫీ త్రాగడం పూర్తి చేసి వెళ్తున్నాను. థాంక్స్' అంటూ ఆమె కోసం చూడకుండా బయటకొచ్చేశాను.

* * *

ఆ తర్వాత జాయ్‌మెర్సీలో పెద్దగా మార్పేమీ కనిపించలేదు. కానీ నేను ఆ సంఘటనను తలచుకుంటూ పులకించిపోతూనే ఎవరూలేని సమయంలో ఆమె ఇంట్లో గడిపినందుకు గిల్టీగా ఫీలవుతూ వుండేవాడ్ని.

అనుకోకుండా ఆ తరువాత విద్యాసంవత్సరం ఆమె ఆ స్కూల్‌ని వదిలేసి, వేరే ఏదో ప్రైవేట్ జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా జాయనయిపోయింది.

ఆ తర్వాత నాలో ఓ సంశయం బయలుదేరింది. జాయ్‌మెర్సీకి నేనంటే గౌరవం బాగా తగ్గిపోయింది. వెళ్ళిపోతున్నప్పుడు చాలా ముభావంగా కనిపించింది. అసలు ఆమెను ఆరోజు నేను సరిగ్గా అర్థం చేసుకున్నానా?

ఈ విషయాలన్నీ ఇన్నేళ్ల తరువాత తిరిగి నన్ను కలచివేస్తున్నాయి. ఈ పదేళ్లూ నేనూ నా జీవితంలో ఎదురుచూడని సుడిగుండాలనడుమ చిక్కి ఎక్కడెక్కడో తిరిగాను. పెళ్ళి గురించి కూడా ఆలోచించలేనన్ని కష్టాల తాకిడిలో పడి ఆత్మ సంయమనాన్ని, ఆశలన్నీ కోల్పోయి వ్యసనాలకి బానిసైపోయాను.

ఎవరూలేని ఒంటరివానిగా మిగిలిపోయి, ఇన్నాళ్లకి ఒక్కసారి ఈ ఊరికి తిరిగి రావాలనే కోరిక ఎప్పటి నుంచో పీడిస్తుండగా ఇటు బయల్దేరాను.

అదిగో... అదే జాయ్ మెర్సీ వాళ్ళ ఇల్లు. కానీ అదేమిటి. నేమ్‌ప్లేట్‌పై ఆమె భర్త పేరుకి బదులు మరో పేరేదో వుంది? వెళ్ళి కాలింగ్‌బెల్ నొక్కగానే ఎవరో అమ్మాయి వచ్చి తలుపు తీసింది. జాయ్‌మెర్సీ గురించి ఆమెను వాకబుచేశాను. జాయ్‌మెర్సీ వాళ్లు స్వంత ఇల్లు కట్టుకున్నట్టు చెప్తూ, ఆమె ప్రస్తుతం పనిచేస్తున్న కాలేజీ పేరు కూడా చెప్పింది.

థాంక్స్‌చెప్పి అక్కడి నుంచి ఆ కాలేజి వైపు నడక సాగించాను.

జాయ్‌మెర్సీ నా నుండి ఆశించింది నేను అందించలేకపోయాను. ఆమెకి నాద్వారా ఓ బిడ్డ కావాలనుకుంది. కానీ ఆ ఆలోచనని ఆనాటి నా నైతిక విలువలు ఒప్పుకోలేదు. నా సంస్కారం నన్ను



## బిజీగా వున్న సంఘవి

చెప్పుకోదగిన అందగత్తె కాకపోయినా పొంకంతో కూడిన శరీరం, బిగుతైన అందాలు వుండి, దాంతోపాటు చేసిన సినిమాలు బానే ఆడుతున్నాయన్న టాక్ రావడంతో సెంటిమెంటు పుణ్యాన ఎడాపెడా సినిమాలు చేస్తూ బిజీగా వుంది సంఘవి. ఇండస్ట్రీకొచ్చిన మొదట్లో తెలుగు సరిగా రాకపోయినా ఇప్పుడే నేర్చుకుని బాగానే దంచేస్తోంది.

తప్పు జరగనివ్వకుండా హెచ్చరించింది. కానీ అది తప్పేనా అసలు? అనవసరంగా ఓ అద్భుతమైన అవకాశాన్ని కోల్పోయానే... అంతేకాకుండా ఆమెను తిరస్కరించి అనుమానించాను కూడా. అసలు ఆరోజు నేను ఆవిధంగా కాక మరోలా ప్రవర్తించి వుంటే ఏమో... ఇవాళ నా సంతానం ఒకరు ఉన్నారనే సంతృప్తి వుండేదేమో.

ఇలా ఆలోచిస్తున్నానేమిటివ్వాళ? నాటికీ నేటికీ ఎంత మార్పు. అసలు నేనలా ప్రవర్తించినందుకు ఆమె ఇప్పటికీ బాధపడుతూ వుండి వుంటుంది.

ఒకసారి ఆమెను చూడాలి. ఆమె నన్ను చూసినప్పుడు రియాక్షన్‌ని బట్టి నా గురించి ఆమె అభిప్రాయం తెలిసిపోతుందిగా! అయితే...

ఈనాటి నా ఈ శిథిలమైన రూపాన్ని చూసి ఆమె నన్ను అసహ్యించుకోకుండా వుంటుందా? అసలు మాట్లాడుతుందా?

కాలేజీ లంచ్ టైం లాగుంది.

గేట్‌కీపర్‌ను ఓ కాగితం అడిగి, చిన్న స్లిప్ రాసి పంపించాను. జాయ్ వుందని తెలుసుకున్నాక.

లోనికి రమ్మనమని చెప్పింది.

నన్ను చూడగానే జాయ్... తన కళ్లజోడు తీసి టేబుల్‌పైన పెడ్తూ... ఓ కుర్చీ చూపించి కూర్చోమన్నట్టుగా సైగచేసింది.

'బాగున్నారా జాయ్‌గారూ!' నా కంఠంలోని జీరని ఆమె పసిగట్టిందో లేదో!

'ఊ. మీరెలా వున్నారు? ఇన్నాళ్లూ కనిపించ లేదేం?' మామూలుగా అడిగింది.

'అదంతా విషాద కథలేండి. బ్రతుకు వేటలో ఎక్కడెక్కడో తిరిగి ఏమోమో అయిపోవలసి వచ్చింది. మీ సంగతి చెప్పండి'

'ఏముంది' భుజాలెగరేస్తూ అంది జాయ్.

అంతా ఓ.కె. స్వంత ఇల్లు, ఇద్దరు పిల్లలు.. నాకీ ఉద్యోగం... ఆయన డాక్టర్.. అంతా మామూలే.'

నేను జాయ్‌మెర్సీలోని అనాసక్తత గమనించి... కాసేపుమౌనంగా వుండిపోయాను. కానీ ఎందుకో అక్కడ ఎక్కువసేపు కూర్చోవాలనిపించలేదు.

చివరిగా ఒక్క ముక్క చెప్పాలని మాత్రం అనుకున్నాను.

'జాయ్‌గారూ... మీరేమీ అనుకోవద్దు. నేను మీ పట్ల ఏదో పొరపాటు చేసినట్లు అనిపిస్తుంది. అంటే... అలాంటిదేదైనా జరిగిందేమోనని... అలా జరిగితే గనక నన్ను క్షమించండి.'

జాయ్‌కి విషయం అర్థమైపోయింది.

చిరునవ్వుతో, తల అడ్డంగా ఊపుతూ 'లేదు' అంది.

'మనిషి మనసు వెర్రిది. ఒక్కోసారి తెలిసీ.. కోరకూడనిదీ కోరుకుంటుంది. అలాంటప్పుడు అదృష్టవశాత్తూ ఏదో ఓ కారణంతో అలాంటి అపరాధం జరగకపోతే... కొన్నాళ్లకి ఆ అదృష్టానికి మురిసిపోతూ, పశ్చాత్తాపపడుతుంది. లేదూ... అలా జరిగిందే అనుకో.... ఆ పరిణామం జీవితాంతం మనిషిని వెన్నాడుతూ అశాంతికి లోనుచేస్తుంది. చిచ్చులా మారి మచ్చనే మిగిలిస్తుంది.

'నేను మిమ్మల్ని క్షమించాల్సిన పనిలేదు మీరే తప్పూ చేయలేదు. మీది ఉన్నతమైన సంస్కారం, మెచ్చుకోదగిన వ్యక్తిత్వం. మీకు నేను కృతజ్ఞురాలిగా ఉంటానెప్పుడూ.

అది సరే మీరిలా అయిపోయారేమిటి... మీరున్న స్థితిని చూస్తే నాకు చాలా జాలేస్తుంది. ఏమిటో.. కాలం ఎవుడూ ఎవరిని ఎలా కరుస్తుందో ఎలా కనికరిస్తుందో చెప్పలేము.

'నాదొక్కటే ప్రార్థన. మీరు మీలోని ఆత్మవిశ్వాసాన్ని తిరిగి నిలబెట్టుకోండి. గతాన్ని వదిలేసి మీ సంస్కారంతో తిరిగి ఒక స్టేటస్‌ని ఏర్పరచుకోవాలి. ఆల్‌ది బెస్ట్. క్లాస్‌కి టైమైంది. వస్తాను.'

జాయ్‌మెర్సీ పడిలేచిన కడలి తరంగం. కాదు కాదు... ఆమె పడిపోలేదు. నేను ఏదో తప్పుగా అనుకున్నాను.

ఇవి కెరటాలు.. జీవన సముద్ర కెరటాలు.